శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ఆరోగ్య కేంద్రాల్లో బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి



**నెల్లూరు అక్టోబర్ 10, ప్రభాతవార్త-వైద్యం** ప్రతి ప్రాథమిక ఆరోగ్య, అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా వేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎం.పెంచలయ్య ఆదేశించారు. సోమవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలో డివిజన్ ప్రోగ్రామ్ అధికారులతో పెంచలయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ ప్రతి నెల నిర్వహించే పిఎంఎస్ఎంఎ ప్రోగ్రామ్‌కి ప్రతి గర్భిణీ హాజరు అయ్యేలా ఆశ, ఆరోగ్య కార్యకర్తలు ఫాలోఅప్ చేసుకోవాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు. పిహెచ్‌సిలోనే కాన్పులు అయ్యేలా ప్రోగ్రామ్ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలు వృద్ధి చెందేలా వైద్య సిబ్బంది మోటివేటివ్ చేయాలని వెల్లడించారు. త్వరితగతిన గర్భిణులను రిజిస్టర్ చేసుకుని వారికి సత్వర వైద్య సేవలు అందించాలని వివరించారు. రక్తహీనత తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటప్రసాద్, నెల్లూరు, కావలి డివిజన్ ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ దయాకర్, డాక్టర్ బ్రిజిత, డాక్టర్ సుధీర్, ఎస్ఓ సహన, డాక్టర్ వెంకటేష్, సునీల్, ప్రమోద్, హెల్త్ ఎడ్యుకేటర్ సునీత, సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ, పట్టబద్రుల సమస్యల పరిష్కారానికి కృషి



**నెల్లూరు అక్టోబర్ 10, ప్రభాతవార్త-విద్య** ఉపాధ్యాయ, పట్టబ ద్రులైన నిరుద్యోగ యువత సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఛైర్మన్ నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. పొదలకూరు రోడ్డులోని నేదుమల్లి గెస్ట్‌హౌస్‌లో జరిగిన తూర్పురాయలసీమ పట్టభద్రుల పరిచయ కార్యక్రమంలో పాల్గొని అభ్యర్థులను పరిచయం చేశారు. నగరంలోని వివిధ ప్రముఖ విద్యాసంస్థలకు చెందిన కరస్పాండెంట్‌లు, కళాశాలల యాజమాన్యానికి పట్టబద్రుల ఎమ్మెల్సీగా వైఎస్ఆర్‌సిపి తరఫున పోటీ చేస్తున్న పేర్నాటి శ్యాంకుమార్‌రెడ్డి, అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న రెడ్‌క్రాస్ చైర్మన్, కృష్ణచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలను పరిచయం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిసారిగా వైఎస్ఆర్‌సిపి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం శుభపరిణామమన్నారు.

ప్రైవేట్ విద్యాస ంస్థల యాజమాన్యం ఎదుర్కొంటున్న సమస్యలు తనకు తెలుసునని వాటిని పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తాననారు. జిల్లాలో గ్రాడ్యుయేషన్ పూర్తయి నిరుద్యోగులుగా ఉన్న యువతకు ఉపాధి కల్పించేందుకు అవసరమయిన ప్రణాళికలను రూపొందిస్తామన్నారు. సమిష్టి కృషితో వారి సమస్యలను అధిగమించే దిశగా అడుగులేస్తామని చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తాను 25ఏళ్లుగా కళాశాలను నడుపుతూ ఎలాంటి వివాదాలు లేకుండా ఎంతోమంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడం జరిగిందన్నారు. అలాగే గత రెండేళ్లుగా రెడ్‌క్రాస్ చైర్మన్‌గా సేవలందించడమే కాకుండా ఎన్ని ఆటంకాలు ఎదురైనా రెడ్‌క్రాస్ సంస్థ ఉన్నతిని దేశవ్యాప్తం చేశానన్నారు. అందరి సహకారంతో మరిన్ని సేవాకార్యక్రమాలు చేసేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సారధ్యంలో పనిచేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబంనుండి వచ్చిన తనకు ముఖ్యమం త్రి ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశమివ్వడం అదృష్టంగా భావిస్తునన్నారు. నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి సహకారంతో జిల్లాలోని నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని వివరించారు. ఈసమావేశంలో పలు విద్యాసంస్థల చైర్మన్‌లు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు 2 గేదెలు మృతి



**బుచ్చి అక్టోబర్ 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని శ్రీపురంధర పురం పంచాయితీ పరిధిలోని నాగాయ గుంట రోడ్డు పక్కనే పంటపొలంలో పిడుగు పాటుకు 2 గేదెలు మృతి చెందాయి. పిడుగుపాటుకు మృతి చెందిన గేదెలు ఆవుల మల్లికార్జునరెడ్డి, కోట వెంకటకృష్ణారెడ్డివి గుర్తించారు. పశుసంవర్దకశాఖ వారు మృతి చెందిన గేదెలను పరిశీలించారు.

# సకాలంలో స్పందన అర్జీల పరిష్కారం



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 10 ప్రభాతవార్త** స్పందన కార్యక్రమానికి ప్రజల నుండి వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలోని తిక్కన ప్రాంగణంలో స్పందన కార్యక్రమం నిర్వహించిన ఆయన ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలు ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చుకొని జిల్లా కేంద్రానికి వచ్చి అర్జీలు ఇవ్వడం జరుగుతోందని ఈ నేపథ్యంలో వారిని ఏ మాత్రం ఇబ్బంది పెట్టకుండా సానుకూలధృక్పధంతో వారి అర్జీలను పరిశీలించి సముచితరీతిలో పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి మంగళవారం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతి గురువారం స్పందన అర్జీల పరిష్కారంపై సమీక్ష జరుపుతున్నారన్న కలెక్టర్ ఈ విషయాన్ని గుర్తుంచుకొని స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలన్నారు. ఆయాశాఖల అధికారులు ప్రతిరోజూ ఇందుకోసం కొంత సమయాన్ని కేటాయించాలన్న ఆయన అర్జీల పరిష్కారంపై క్షేత్రస్థాయి అధికారులకు తగిన సూచనలు ఇవ్వాలన్నారు. వచ్చిన అర్జీలే తిరిగి రాకుండా చూడాలన్న ఆయన ఏదైనా పథకానికి అర్జీదారులు అర్హులు కాకపోతే ఆ పథకం ఎందువల్ల వారికి వర్తించదో తెలియజేయాలన్నారు. అదేవిధంగా కోర్టు కేసులపై అప్రమత్తంగా వుండాలన్న కలెక్టర్ కోర్టు తీర్పులను తక్షణమే అమలుచేయాలన్నారు. కాగా కలెక్టర్‌తోపాటు జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్వో వెంకటనారాయణమ్మలు కూడా ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ ఎం.ధనలక్ష్మి, డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, డ్వామా పీడీ వెంకట్రావ్, మెప్మా పీడీ రవీంద్ర, జిల్లాపరిషత్ సీఈఓ చిరంజీవి, తెలుగుగంగ ప్రాజెక్ట్ స్పెషల్ కలెక్టర్ ఎంవీసుధాకర్, హౌసింగ్ పీడీ రంగవరప్రసాద్, దివ్యాంగుల సంక్షేమశాఖ ఏడి రాజకుమారి, సాంఘిక సంక్షేమశాఖ డిడి రమాదేవి, మత్స్యశాఖ జేడీ నాగేశ్వరరావు, వ్యవసాయశాఖ జేడీ సుధాకర్‌రాజు, పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ మహేశ్వరుడు, సర్వే-ల్యాండ్‌రికార్డ్సు ఏడి హనుమాన్‌ప్రసాద్, బీసీ సంక్షేమశాఖాధికారి వెంకటయ్య, బీసీ కార్పోరేషన్ ఈడీ బ్రహ్మానందరెడ్డి, మైనారిటీ సంక్షేమశాఖాధికారి కనకదుర్గాభవాని, ట్రాన్స్‌కో ఎస్ఈ విజయ్‌కుమార్‌రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ కృష్ణమోహన్, ఉపాధికల్పనాధికారి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

# గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** రూరల్ నియోజకవర్గ పరిధిలోని జగనన్న కాలనీల్లో జరుగుతున్న గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని నగరపాలక సంస్థ మేయర్ పొట్లూరి స్రవంతి, కమిషనర్ హరితలు హౌసింగ్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ చాంబర్ నందు వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి వారు సోమవారం హౌసింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ మాట్లాడుతూ గృహ నిర్మాణ పనులను అత్యంత నాణ్యతతో పారదర్శకంగా కాంట్రాక్టర్లు నిర్మించేలా పర్యవేక్షించాలని సూచించారు. జగనన్న కాలనీల్లో నివాసం ఉండే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. రోడ్ల నిర్మాణం, డ్రైన్ కాలువలు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పచ్చదనం వంటి సౌకర్యాలను అన్ని కాలనీల్లో ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న గృహాలు, ఇంకా నిర్మాణం ప్రారంభం కాని గృహాలు, నిర్మాణాలు పూర్తయిన గృహాలు వివరాలను కాలనీల వారీగా నివేదిక అందించాలని ఆదేశించారు. గృహ నిర్మాణ పనులను కాంట్రాక్టర్లు వేగంగా పూర్తి చేసి, ఇతర మౌలిక వసతులను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్‌యాదవ్, సెక్రటరీ హేమావతి, సిబ్బంది పాల్గొన్నారు.

# సివిల్ సప్లయీస్ డిఎం విధుల నుండి తొలగింపు

## -ఇన్‌చార్జ్ డిఎంగా డిఎస్‌ఓ

## -'వార్త' ప్రభావం

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 10 ప్రభాతవార్త** జిల్లా పౌరసరఫరాలసంస్థ మేనేజర్ పద్మను ఆ పోస్టు నుండి తప్పించారు. ఇన్‌చార్జ్ డిఎంగా జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి (డిఎస్ఓ)ను నియమించారు. డిఎస్ఓ వెంకటేశ్వర్లు అనారోగ్యం కారణంగా సెలవులో వున్న నేపధ్యంలో ఏఎస్ఓ పుల్లయ్య ఇన్‌చార్జ్ డిఎంగా సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. కాగా పౌరసరఫరాలసంస్థలో భారీగా అవినీతి బయటపడ్డ విషయం విదితమే. సంస్థ జిల్లా కార్యాలయంలో రెండు వారాలుగా అంతర్గత ఆడిట్ జరుగుతుండగా ఆ ప్రక్రియలో జరిగిన అవినీతి వెలుగులోకి వచ్చిన విషయం విదితమే. పౌరసరఫరాలసంస్థ కార్యాలయానికి వివిధ అంశాలకు సంబందించి విడుదలయ్యే నిధులు భారీస్థాయిలో పక్కదారిపట్టిన విషయం 'వార్త' వెలుగులోకి తీసుకొచ్చిన విషయం విదితమే. కార్యాలయంలోని అకౌంట్ సెక్షన్ వేదికగా రూ. కోట్లాది రూపాయల నిధులు ప్రైవేట్‌వ్యక్తుల అకౌంట్లలో జమ అయిన విషయాన్ని గమనించిన ఆడిట్ సిబ్బంది ఈ విషయాన్ని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మేనేజింగ్ డైరెక్టర్-వైస్‌చైర్మన్, కమీషనర్‌ల దృష్టికి తీసుకుపోగా వారి ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ ఈ భాగోతంపై విచారణ చేపట్టారు. అకౌంట్ సెక్షన్‌లో పనిచేస్తున్న ఓ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి ఈ అవినీతి భాగోతానికి ప్రధాన సూత్రదారిగా నిర్ధారించిన అధికారులు అతని ఆస్తులు, బ్యాంక్ అకౌంట్లపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా ఆస్తులను సీజ్ చేసే దిశగా కూడా అధికారులు అడుగులు వేస్తుండడం గమనార్హం. జరిగిన అవినీతి భాగోతంలో ఆ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగితోపాటు ఇంకా ఎవరెవరి పాత్ర వుందోనన్న దిశగా విచారణ సాగుతోంది. ప్రాథమికంగా సివిల్‌సప్లైస్ కార్పోరేషన్ డిఎంపైనే మొదటివేటు పడడం సంచలనమైంది. డిఎంను విధుల నుండి తప్పించిన జిల్లా యంత్రాంగం ఇన్‌చార్జ్ డిఎంగా పుల్లయ్యకు బాధ్యతలు అప్పజెప్పడం ఈ ప్రక్రియ జిల్లా పౌరసరఫరాలసంస్థ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ సమక్షంలో జరగడం గమనార్హం.

# రీ-సర్వే పేరుతో సతాయిస్తున్న ప్రభుత్వం



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 10 ప్రభాతవార్త** రీ-సర్వే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ ఉద్యోగులను సతాయిస్తోందని. అందుకు తగిన సమయం ఇవ్వకుండా ఇబ్బంది పెడుతోందని ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపిఆర్ఎస్ఏ) అధ్యక్షులు-ఏపిజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పే ర్కొన్నారు. రెండురోజుల పర్యటన నిమిత్తం జిల్లాకు వచ్చిన ఆయన ఆదివారం ఉద్యోగ ఉపాధ్యాయ కార్మి కుల సమస్యలపై ప్రభుత్వం స్పందించడం లేదని దుమ్మెత్తిపోసిన బొప్పరాజు సోమవారం రెవెన్యూశాఖ ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించారు. నెల్లూరు కలెక్టరేట్‌లోని ఏపిఆర్ఎస్ఏ జిల్లా కార్యాలయంలో ఏర్పా టుచేసిన విలేకరుల ఆయన మాట్లాడుతూ రీ-సర్వే, రీ-సెటిల్‌మెంట్ పేరుతో రెవెన్యూశాఖ ఉద్యోగులను బలి చేయవద్దని తాము ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. రాష్ట్రంలో వందేళ్ళ తర్వాత ప్రభుత్వం భూము లకు సంబంధించి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ-సర్వేను తాము స్వాగతిస్తున్నామన్న ఆయన ఈ ప్రక్రియ సజావుగా జరిగితే రెవెన్యూశాఖపై వున్న చెడ్డపేరు దాదాపుగా పోతుందన్నారు. ఎక్కడ చూసినా భూసమ స్యలే అధికంగా వున్నాయన్న ఆయన రీ-సర్వే పక్కాగా పూర్తయితే ఆయా సమస్యలన్నీ పరిష్క రింపబడ్తాయన్నారు.

అయితే రీ-సర్వే, రీ-సెటిల్‌మెంట్ ప్రక్రియ పూర్తిచేసేందుకు అవసరమైన సమయం ఇవ్వకుండా ప్రభుత్వం రెవెన్యూ ఉద్యోగులపై వత్తిడి తీసుకువస్తుండడం అమానుషమన్నారు. తాము రీ-సర్వే ఒకసారి..రీ-సెటిల్‌మెంట్ సర్వే మరోసారి చేద్దామని ప్రభుత్వాన్ని కోరినా ఒప్పుకోకుండా రెండూ ఒకేసారి చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం రెవెన్యూ ఉద్యోగుల పాలిటశాపమైందన్నారు. రెవెన్యూశాఖ ఉద్యో గులకు కేవలం రెవెన్యూశాఖకు చెందిన పనులు మాత్రమే కాకుండా అన్నిశాఖల పనులు అప్పజెప్తున్నారన్న బొప్పరాజు వెంకటేశ్వర్లు ఇక స్పందనకు వచ్చే అర్జీలలో 90 శాతం రెవెన్యూశాఖకు చెందినవేనన్నారు. వీటన్నింటినీ పరిష్కరిస్తూ..లబ్దిదారులతో ఫోటో దిగి అప్‌లోడ్ చేయాల్సిన రెవెన్యూ ఉద్యోగులు తమకు సంబంధం లేని ఇతర శాఖల పనులతో సతమతమవుతున్నారన్నారు. ఈ-క్రాప్ నమోదు, ఓటరు జాబితా తయారీ, ధాన్యం కొనుగోళ్ళు, ప్రకృతి వైపరీత్యాలు సంబవిస్తే ఆ పనులూ ఇలా అన్నీ చేస్తున్న రెవెన్యూ ఉద్యోగులు తాజాగా రీ-సర్వే, రీ-సెటిల్‌మెంట్ సర్వే పనులతో మరింత ఇబ్బందులు పడుతున్నారన్నారు.

కేటాయిస్తున్న పనులకు తగ్గట్టు రెవెన్యూశాఖకు అదనపు సిబ్బందిని కేటాయించడం లేదన్న ఏపిఆర్ఎస్ఏ రాష్ట్రనేత ఇటువంటి పరిస్థితులలో మూడు నెలల్లో రీ-సర్వే, రీ-సెటిల్‌మెంట్ సర్వేలు చేయడం ఎలా సాధ్య మన్నారు. పనిఒత్తిడి తట్టుకోలేక రాష్ట్రంలో రెవెన్యూ ఉద్యోగులు మానసికంగా నలిగిపోతున్నారన్న బొప్ప రాజు వెంకటేశ్వర్లు ఈ నేపథ్యంలో రాజీనామాలు చేయడం, సెలవులు పెట్టి వెళ్లిపోతుండడం జరుగుతోందన్నారు. ఇంతటి పనిఒత్తిడితో చేసే పనులలో, రికార్డులలో తప్పులు దొర్లితే అంతిమంగా రైతులకు నష్టం జరుగుతుందన్న ఆయన ఈ నేపథ్యంలో రీ-సర్వే, రీ-సెటిల్‌మెంట్ సర్వేకు అదనపు సమయం ఇవ్వాలన్నారు. కాగా ఈ సమావేశంలో ఏపిఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డి, డేనియల్ పీటర్, శేషయ్య, గోపి, అనిల్, సతీష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే ముందస్తు ఎన్నికలకు రండి

**నెల్లూరు అక్టోబర్ 10, ప్రభాతవార్త-వైద్యం** జగన్ ఆయన ఎమ్మెల్యేలు, మంత్రులకు దమ్ముంటే ముందస్తు ఎన్నికలకు రావాలని అప్పుడు ప్రజా సేవలకు ఏవరో ప్రజా భక్షకులెవరో ప్రజలు నిర్ణయిస్తారని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి సవాల్ విసిరారు. సోమవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం అమరావతిలోనే రాజధాని ఏర్పాటు చేస్తామంటేనే అక్కడి రైతులు వారి భూమలను స్వచ్ఛంధంగా చంద్రబాబుకి ఇచ్చారని పేర్కొన్నారు. అయినా అక్కడి రైతులు, ప్రజలు వైకాపాకి ఓట్లు గెలిపించారని గుర్తుచేశారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్న జగన్ ఆనాడు రాజధాని అమరావతికి తాము వ్యతిరేకం కాదని చెప్పి నేడు మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామనడం దారుణమన్నారు. మీరు మూడు రాజధానులు కావాలంటే ఎన్నికలకు రమ్మని సోమిరెడ్డి సవాల్ విసిరారు. అప్పుడు ప్రజలే తీర్పు ఇస్తారని ఆయన అన్నారు. విశాఖపట్నంకి చెందిన ఎమ్మెల్యే ధర్మశ్రీ రాజీనామా చేస్తానని అంటున్నాడని, రాజీనామా చేయాల్సింది అక్కడ కాదని మీరు ఎక్కడైతే భూములు తీసుకున్నారో కృష్ణా, గుంటూరు తాడేపల్లిలలో ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలన్నారు. టీడీపీ హయాంలో భూములు తీసుకుంటే అక్కడ కూడా రైతులు జగన్ గెలిపించారాని, అయినా కూడా మీరు వాళ్ళని శత్రువుల్లా చూడడం దుర్మార్గమని సోమిరెడ్డి అన్నారు. భూములిచ్చి రోడ్డుమీద పాదయాత్రలు చేస్తున్న రైతులపైనా మీ ధౌర్జన్యాలు, అపహాస్యాలని చేతనైతే సానుభూతి చూపించడని చంద్రమోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఇది చంద్రబాబు, జగన్‌ల కంపెనీ




కాదని ఇది గవర్నమెంటు, ఒక సిఆర్‌డీఏ చట్టం, రాజ్యాంగం ప్రకారం ప్రజలు ఎన్నుకున్న రాజధానిని దేశప్రధాని అమరావతికి శంఖుస్థాపన చేస్తే దానినే ధిక్కరించాడన్నారు. హైకోర్టు రాజధానిని మార్చే హక్కు మీకు లేదని ఉత్తర్వులను ఇచ్చిందని, కోర్టు, చట్టాలు, డెమోక్రసీ అంటే అసలు జగన్‌కి లెక్కలేదని ఆయన చెప్పిందే వేదమని మండిపడ్డారు. ఎమ్మెల్యే, మంత్రుల దగ్గర నుంచి సీఎం దాకా వైఎస్ జగన్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్‌గా రాష్ట్రాన్ని మీ సొంత ఎస్టేట్‌గా మార్చేస్తున్నారని ఆయన ఆరోపించారు. అమరావతి ప్రజలు చేస్తున్న పాదయాత్రను చూసి ఓర్వలేక పిచ్చి ప్రేలాపనలు మానుకోవాలని లేదంటే ఇంట్లో కూర్చోమని సోమిరెడ్డి హెచ్చరించారు. జగన్ చేస్తున్న చేష్టలతో రాష్ట్రానికి వచ్చిన రెండున్నర లక్షల కోట్లు పెట్టుబడులు వెనక్కి వెళ్ళిపోయాయని చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. విభజన చట్టం ప్రకారం ఇస్తానన్న రైల్వే జోన్, అక్కడ వెనుకబడిన ప్రాంతానికి ఉత్తరాంధ్ర ప్యాకేజిని కేంద్రం ఇస్తానందని దమ్ముంటే వాటిని తీసుకురావాలని సవాల్ విసిరారు. 22 మంది ఎంపీలని, 6మంది రాజ్యసభ సభ్యులని దాదాపు 30 మంది ఎంపీలని డిల్లీకి పంపించినందుకు ధీటుగా ప్రత్యేకహోదా తేవాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి ప్రజాప్రతినిధిని నమ్మి వారి ఆస్తులను అందించారన్నారు. సౌత్ ఆఫ్రికా పరిణామాలను చూసైనా సిగ్గుంటే మూడు రాజధానుల ఆలోచనను మానుకోవాలని జగన్‌కి సోమిరెడ్డి హితవు పలికారు. ఒక ఫ్యాక్షనిస్టు ఆలోచనలను రాష్ట్ర ప్రజలపై చూపిస్తే వారి భవిష్యత్తు ఏమిటని దుయ్యబట్టారు. మీకు విలువలు ఉంటే అమరావతిలో రాజధాని ఏర్పాటు చేయాలన్నారు. రాజధాని అన్ని జిల్లాలకు అందుబాటులో ఉండాలనే ఆలోచనతోనే ఆనాడు చంద్రబాబునాయుడు దీనిని రాజధానిగా నిర్ణయించారన్నారు. కేంద్రం, రాష్ట్ర ప్రజలు, ప్రతిపక్షాల సమ్మతితోనే అమరావతిని రాజధానిగా నిర్ణయించడం జరిగిందని వెల్లడించారు. చంద్రబాబు హయాంలో ఎన్ని పరిశ్రమలు పెట్టుబడులు వచ్చినా ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేశాడని, ఒక్క ప్రాంతాన్ని మాత్రమే అభివృద్ధి చేయలేదని తెలిపారు. రైతులు రాజధాని కోసం భూమలు ఇస్తే మీరు విశాఖపట్నంలో ఉన్న 40వేల భూములను ఇప్పటికే దోచుకున్నారని ఇంకా ఉన్న భూములను దోచుకునేందుకే అక్కడ రాజధానిని ఏర్పాటు చేస్తామంటున్నారని ఆరోపించారు.

అక్కడ 40వేల కోట్ల కుంభకోణం జరిగిందన్నారు. అటవీ, అసైన్డ్, శివాయి భూములను సైతం సుమారు 60, 70 వేల ఎకరాలు దోచేసుకున్నారు. ఇంత భారీ దోపిడిని ఎప్పుడూ చూడలేదని, జగన్ పరిపాలన కంటే బ్రిటీష్ పరిపాలన మేలని ప్రజల మనస్సులో ఏర్పడిందన్నారు. ఒక మనిషి బ్రతకాలంటే ఎమ్మెల్యే అనుమతి కావాలనే స్థితికి పరిపాలన వచ్చిందని పేర్కొన్నారు.

## కావలి పట్టణంలో ప్రతి వార్డు అభివృద్ధికి చర్యలు



**కావలి, అక్టోబరు 10 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని ప్రతి వార్డులో నెలకొని వున్న సమస్యల్ని పరిష్కరించి అభివృద్ధికి చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారుల్ని ఆదేశించడం జరిగిందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించారు. మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డితో చర్చలు జరిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. పట్టణంలోని ప్రతి వార్డు అభివృద్ధికి పది లక్షల రూపాయలు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో ప్రతి వార్డులో ప్రజల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా రోడ్లపై ఏర్పడిన గుంతల్ని పూడ్చివేయడం జరుగుతుందన్నారు. మురికి కాలువలు బాగు చేయడం జరుగుతుందన్నారు. శానిటేషన్‌కు పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రతి వార్డులో ప్రజల సమస్యల్ని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. కావలి పట్టణ ట్రంకురోడ్డులో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ట్రాఫిక్ సమస్యపై కావలి ఆర్డీవో కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మున్సిపల్ కమిషనర్ బి.శివారెడ్డి, వైసిపి నేతలు పాల్గొన్నారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు.

## ఉదయగిరి మండలంలో కనిపించని స్వచ్ఛ సంకల్పం



**ఉదయగిరి అక్టోబర్ 10 ప్రభాతవార్త:** ఉదయగిరిలో స ్వచ్ఛ సంకల్పం ఆచరణకు నోచుకోలేని స్దానికులు విమర్శలు చేస్తున్నారు. నివాసగృహాల మధ్యలో చెత్తకుప్పలు అలాగే ఉంచివేయడంతో అవి వర్షానికి కుళ్లి దుర్గంధం వెదజల్లుతున్నాయని, ఈ కారణంగా డెంగ్యూలాంటి ప్రమాదకరమైన అంటు వ్యాధులు ప్రజలలో ప్రబలతున్నాయని స్దానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మండలంలోని కొన్ని గ్రామాలలో ఎస్‌సి కాలనీలలో స్వచ్ఛ సంకల్పం అనే మాటకు కనీస అర్ధం కూడా తెలియని పరిస్థితులలో ప్రజలున్నారు. గండిపాళెంలోని ఎస్‌సి కాలనీలో స్వచ్ఛ సంకల్పం మొదలు పెట్టిన నాటి నుండి నేటి వరకు పారిశుద్య కార్మికులు అటువైపు కూడా కన్నెత్తి చూడకపోవడం,ఈ స్వచ్ఛ సంకల్పం కార్యక్రమానికి అధికారులు ఏ విధంగా తూట్లు పోడుస్తున్నారు అర్దమౌతుందని ప్రజలు వ్యాఖానిస్తున్నారు.అధికారులు స్వచ్ఛ సంకల్పం ప్రతిజ్ఞలు చేయడం తప్ప ఆచరణలో నోచుకోవడం లేదని పరిశుభ్రతపై దృష్టి సారించి అంటు వ్యాధుల నుండి ప్రజల్ని రక్షించాలని స్దానికులు అధికారులను కోరుతున్నారు.

## మానవత్వం చాటుకున్న కలిగిరి సిఐ



**వింజమూరు,అక్టోబర్10,ప్రభాతవార్త:** ఓ అభాగ్యుడిని ఆత్మీయంగా చేరదీసి మరోమారు కలిగిరి సిఐ ఎస్.సాంబశివరావ్ మానవత్వం చాటుకున్నారు. కేరళరాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి పొట్టచేతబట్టుకొని అర్ధాకలితో వింజమూరులో సంచరిస్తున్నాడన్న సమాచారం తెలుసుకున్న సిఐ వెంటనే వింజమూరు ఎస్ఐ జంపాని కుమార్‌ను ఆదేశించి ఆ అభాగ్యుని ఆచూకి తెలుసుకోమన్నారు. సిఐ ఆదేశాల మేరకు ఎస్ఐ ఓబృందంతో ఆ వ్యక్తికోసం గాలించి పట్టుకున్నారు. అనంతరం ఆ అభాగ్యునికి పోలీసులు తమ సొంత నిధులతో కొత్త బట్టలు తీయించారు. కొంత ఆర్థికసాయం అందజేసి తమ సొంత ఊరికి వెళ్ళమని సలహా ఇచ్చారు. సిఐ ధాతృత్వానికి పలువురు ప్రశంసల జల్లు కురిపించారు. కలిగిరి సర్కిల్ ఇన్స్ పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి విధినిర్వహణలో ఎంతో బాధ్యతాయుతంగా ఉంటూ తనకు తోచిన విధంగా సేవా కార్యక్రమాలను చేపట్టిన ఘనత సిఐ సాంబశివరావుకే దక్కుతుంది. విజయదశమినాడు కలిగిరి సర్కిల్ పరిధిలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు నూతన బట్టలు పంపిణీ చేసి వారితో కలిసి సహపంక్తి భోజనం చేసి మానవతా విలువలకు మరింత భాష్యం చెప్పారు. మనసునిండా ఉన్నత విలువలు నింపుకున్న మానవతామూర్తి సాంబశివరావ్ అని అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 5 లక్షల వ్యయంతో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణంనకు శంకుస్థాపన



**కొడవలూరు అక్టోబర్ 10 ప్రభాతవార్త:** ఎన్నో సంవత్సరాలుగా సులబ్ కాంప్లెక్స్ లేక ఇబ్బందులు పడుతున్నా ప్రజలు కొరకు నార్త్‌రాజుపాలెం సెంటర్‌లో 5 లక్షల వ్యయంతో కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణంనకు శంకుస్థాపన చేస్తున్నామని డిసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు తెలిపారు. కొడవలూరు మండలంలోని నార్త్‌రాజుపాలెం సెంటర్ నందు సోమవారం ప్రజల సౌకర్యార్ధ 5లక్షల రూపాయలతో వ్యయంతో సులబ్ కాంప్లెక్స్‌ల నిర్మాణనకు శంకుస్థాపన ఆర్ డబ్ల్యూఎస్ ఎఇ రమేష్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీసిఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు విచ్చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చుట్టు ప్రక్కల మండలాలకు మరియు గ్రామాలకు నడిబోడ్డు నార్త్‌రాజుపాలెం సెంటర్ అని అయితే నిత్యావసరాల నిమిత్తం ప్రజలు ఈ నార్త్‌రాజుపాలెం సెంటర్ విచ్చేస్తూంటారని తెలిపారు. అయితే ప్రజల అవసరార్ధం 5లక్షల వేయ్యంతో మరుగుదొడ్లకు నిర్మాణంనకు శంకుస్థాపన చేస్తున్నామన్నారు. ఈ సులబ్ కాంప్లెక్స్‌లో పురుషుల కొరకు మూడు గదులను, స్త్రీల కొరకు మూడు గదులను మరియు ఒక స్నానాల గది ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సులబ్ కాంప్లెక్స్ పనులను వెగవంతంగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీపి గాలి జ్యోతి, గ్రామ సర్పంచ్ బచ్చు సుప్రియ, గ్రామ ఆర్ డబ్ల్యూఎస్ ఎఇ రమేష్, సెక్రటరీ జాలయ్య, మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## ఓటర్ల జాబితా పరిశీలన 70 శాతం పూర్తి

**ఉదయగిరి అక్టోబర్ 10 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలంలో ఓటర్ల జాబితా పరిశీలన 70 శాతం పూర్తి అయిందని మిగిలిన 30 శాతం కూడా త్వరితగతిన పూర్తి చేయాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మెన్ తెలుగుదేశం పార్టీ రా ష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నుబోయిన చెంచలబాబుయాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం ఉదయగిరిలో జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గోన్నారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు జగన్‌మోహన్‌రెడ్డి మరలా అధికారంలోకి రావడం కోసం తన అధికారాన్ని అడ్డు పెట్టుకొని ఎన్ను అడ్డదారి ప్రయత్నాలు చేస్తున్నాడని అందులో భాగంగా ఓటర్ల జాబితాలో గందరగోళం సృష్టించే ప్రయత్నాలకు తెరతీశారని అన్నారు. ప్రతి తెలుగుదేశం కార్యకర్త అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రా ష్ట్ర భవిష్యత్తుకోసం తెలుగుదేశం అధికారంలోకి రావాలని చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని అన్నారు.ఈకార్యక్రమంలో మండల నాయకులకు తెలుగుదేశం కార్యర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ చింతన్న బోయిన బైన్న,మైనార్టీ నాయకులు షేక్ రియాజ్,నల్లిపోగు రాజా, మాజీ ఎంపిటిసి హారన్‌స్ట్రాంగ్ రాజు,గానుగ పెంట ఓబుల్‌రెడ్డి,మతకాల శ్రీనివాసులు, ఉడతా సుమన్‌యాదవ్,మస్తాన్‌యాదవ్, అంబటి,తదితరులు పాల్గోన్నారు.

## గర్భిణులకు రక్త పరీక్షలు



**సైదాపురం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సైదాపురంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి నెల 9, 10వ తేదీలలో నిర్వహించే ప్రధానమంత్రి సురక్షిత్ మాతృత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం గర్భిణీలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి జనార్ధన్ మాట్లాడుతూ 56 మంది గర్భవతులకు రక్తపరీక్షలు నిర్వహించడం జరిగిందని, వారిలో సుమారు 15 మందికి రక్త శాతం తక్కువగా ఉన్న వారిని గుర్తించి ఐరన్ మెడిసిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

## గ్రామ వలంటీర్లకు సమావేశం

**సైదాపురం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** అర్హులైన ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందేలా సచివాలయ సిబ్బంది, వలంటీర్లు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. మండలంలోని మర్లపూడి, చీకవోలు, పోతేగుంట గ్రామాల్లోని సచివాలయ గ్రామ వలంటీర్లకు సోమవారం స్థానిక సమైక్య కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ సచివాలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బంది, గ్రామ వలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలకు అంది స్తున్న సంక్షేమ పథకాలకు ప్రజల యొక్క సంతృప్తిపై స్టేట్ యాప్‌లో వలంటీర్లు నమోదు చేయాలన్నారు. ఎంఎల్‌వో సాయికృష్ణ, పంచాయతీ కార్యదర్శులు చంద్రమోహన్, చైతన్య, శారద, వలంటీర్లు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**సైదాపురం, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ఆన్‌లైన్‌లో జరుగుతున్న సైబర్ ఫేక్ లోన్ యాప్‌లపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైదాపురం ఎస్ఐ ఎం.ఉమాశంకర్ తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలోని బ్యాంక్ సమీపంలో ప్రజలకు సైబర్ నేరాలపై జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు సోమవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలు, ఫేక్ లోన్ యాప్‌లపై ప్రజలు జాగ్రత్తలు వహించాలన్నారు. ఫేక్ లోన్‌లకు సంబంధించి కాల్ సెంటర్ వారు ఎవరైనా ఇబ్బంది పెడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఎవరూ భయాందోళనలకు గురి కావద్దన్నారు. కళాశాలల్లో ఈవ్‌టీజింగ్, మహిళలతో ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. లోన్ యాప్ వేధింపులపై ప్రభుత్వం 1930 ప్రత్యేక హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులు ఈ నెంబరుకు కాల్ చేసి సంబంధిత లోన్ యాప్‌లపై ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు.

## 10 లక్షలు మొక్కలు నాటేందుకు శ్రీకారం



**కావలి, అక్టోబరు 10 ప్రభాతవార్త:** గవర్నర్ సతీమణి సుప్రవ హరిచందన్ జన్మదినాన్ని పురస్కరించుకొని పది లక్షలు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని కావలి రెడ్‌క్రాస్ మహిళా విభాగం నేతలు చెప్పారు. సోమవారం ఈ మహిళా నేతలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రెడ్‌క్రాస్ మహిళా విభాగం కన్వీనర్ యం.పార్వతీశంకర్, జేడీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు, రెడ్‌క్రాస్ విభాగం బాధ్యులు మాకినేని అరుణ, సభ్యులు పద్మావతి, అన్నపూర్ణ, మనోజలు పాల్గొని మాట్లాడారు. రెడ్‌క్రాస్ జీవిత సభ్యులందరూ వారి ఇళ్ల ముందు, పరిసర ప్రాంతాలలో ఒక్కొక్కరు ఐదు మొక్కలు నాటాలని తెలిపారు. గవర్నర్ సతీమణి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి పర్యావరణ పరిరక్షణకు పాటుపడుతున్నామన్నారు. గత మూడు సంవత్సరాలలో రాష్ట్రంలో పది లక్షలు మొక్కలు నాటి వాటిని పరిరక్షించడం జరిగిందన్నారు.నేటి నుంచి మరో పది లక్షలు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరీ స్వామి దంపతులకు గురుపూజ



**సంగం అక్టోబర్ 10 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని తిరమనకొండపైన కొలువైవున్న శ్రీ రాజ రాజేశ్వదేవి,కాశీవిశ్వేశ్వరస్వామి వారి సన్నిధిలో గురుపూజ కార యక్రమాన్ని శిష్యులు అట్టహాసంగా నిర్వ హించారు.గురుపౌర్ణమి వేడుకలలో భాగంగా ఈకార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్బంగా పీఠాదిపతులు



రాజరాజేశ్వరనాందస్వామి భక్తులనుద్దేశించి మాట్లాడుతు అజ్ఞానం అనే అంధకారంలోనుండి జ్ఞాన మా ర్గంలోకి నడిపించే వాడే గురువు అని ఆయన ఉపదేశించారు.గురువులను పూజించడం ఎంతో మంచి సాం ప్రదాయమని అన్నారు.ఈకార్యక్రమంలో భాగంగాస్వామి వారి సన్నిధిలో హోమాలు నిర్వహిం చా రు.ఈకా ర్యక్రమానికి రాష్ట్ర నలుమూల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.భక్తులకు రాజ రాజేశ్వరా నందస్వామి ఆశీస్సులు అందజేశారు.

## శ్రీ వెంకటేశ్వర కాలేజీలో " ప్రపంచ మానసిక ఆరోగ్య " దినోత్సవం




**కొడవలూరు అక్టోబర్ 10 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం నార్త్‌రాజుపాలెంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజీ అవరణంలో అక్టోబర్ 10వ తేదిన ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులకు విద్యాపై మానసిక ప్రవర్తన అనే అంశంపై అవగాహన సదస్సును ప్రిన్సిపాల్ డాక్టర్ కుమార్ బాబు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ప్రముఖ సైకియార్టిస్ట్ డాక్టర్ రమేష్‌బాలాజి, పి.ఎస్. చక్రవర్తి విచ్చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యా పట్ల ఒక ప్రణాళిక బద్ధంగా ఉండాలని తెలిపారు ఈ నంతరం కాలేజీ చైర్మన్ పెనుబల్లి బాబునాయుడు మా ట్లాడేరు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ పెన్సాన్స్ డాక్టర్ జ్యోతి చంద్రమౌళి, పి.కృష్ణచైతన్య, వివిధ విభాగా అధిపతులు, ఎన్ఎస్ఎస్ యూనిట్, విధ్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు పాల్గోన్నారు.

## 13న ఆర్టీసీలో పారిశ్రామికవేత్తల సమావేశం

**నెల్లూరు,అక్టోబరు 10 ప్రభాతవార్త-విద్య:** ఈనెల13న మధా ్యహ్నం 2.30 గంటలకు పడుగుపాడులోని ఆర్టీసీ జోనల్‌వర్క్‌షాపులో సంస్థ ఈడి ఆధ్వర్యంలో పారిశ్రామిక వేత్తల సమావేశం నిర ్వహించనున్నామని వర్క్ష మేనేజర్ షేక్.షమీమ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఆటోమోబైల్ రంగంలో ఆపారమైన అనుభవం, నిష్ణాతులైన సిబ్బంది కలిగిన తమ సంస్థ వర్స్‌షాపులో ప్రయివేట్ కంపెనీలకు చెందిన బస్సులు, లారీలను కూడా రిపేరు చేయనునా ్నమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తమ వర్క్‌షాపులోని మిషనరీ, యూనిట్ ఓవర్‌హారింగ్, టైర్ రీ ట్రేడింగ్, వంటి సదుపాయాలు ప్రదర్శించనున్నామన్నారు. అత్యంత తక్కువ వ్యయం, తకు ్కవ సమయంలో ప్రయివేట్ లారీలు, స్కూల్‌బస్సులు, బస్సులు, మినీ లారీలను రిపేరు చేసి ఇవ్వటం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. జిల్లాలోని ఔత్సాహిక ఆటోమోబైల్ పారిశ్రామికవేత్తలు, నూతనంగా ప్రారంభించిన కంపెనీల ప్రతినిధులు, ప్రయివేట్ టారీల అసోసియేషన్స్, స్పేర్‌పార్ట్స్ అసోసియేషన్స్, కళాశాలల బస్సుల నిర్వాహకులు అందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 9959225627 కాల్ చేయ్యాలని ఆమె కోరారు.

## మాజీ ఉపసర్పంచ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**బిట్రగుంట, అక్టోబరు 10 ప్రభాతవార్త:** బోగోలు మాజీ ఉపసర్పంచ్ స్వర్గీయ బుర్రి రామకృష్ణ కుటుంబానికి బియంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి రామకృష్ణ సతీమణి బుర్రి సుజాతకు 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఇటీవల బుర్రి రామకృష్ణ అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధితమే. దీంతో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు ఆదేశాల మేరకు బియంఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ నుండి ఈ ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆయన వెంట కొండబిట్రగుంట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పాశం రవీంద్రబాబు తదితరులు వున్నారు.



## మెప్మా మహిళలకు ఎల్‌పిజి పంచాయత్ అవగాహన

**కావలి, అక్టోబరు 10 ప్రభాతవార్త:** కావలి పట్టణ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వున్న మెప్మా కార్యాలయంలో సోమవారం కావలి జెమ్స్ హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ, అగ్నిమాపక అధికారులు సంయుక్తంగా ఎల్‌పిజి పంచాయత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకురాలు విరజరెడ్డి, అగ్నిమాపక శాఖ అధికారి శ్రీరాంసిద్దార్ధ్‌లు పాల్గొని గ్యాస్ వాడకంపై, గ్యాస్ సిలిండర్ల ప్రమాదాలపై మెప్మా మహిళలకు అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.ఈ కార్యక్రమంలో మెప్మా అధికారిణి భారతి, ప్రజా సంఘాల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, మొగల్ సలీంబేగ్, హెచ్‌పి గ్యాస్ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



## అరాచకాలు చేస్తుంటే సహించేది లేదు




**బిట్రగుంట, అక్టోబరు 10 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంట గ్రామంలో టిడిపి నేతలుగా చెప్పుకుంటున్న కొందరు తరచు గొడవలు పడుతూ శాంతిభద్రతలకు భంగం కలిగిస్తుంటే సహించేది లేదని వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు చెప్పారు. మండల పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఎంతో ప్రశాంతంగా వున్న ఆధ్యాత్మిక కేంద్రంగా వున్న కొండబిట్రగుంటలో గత మూడున్నర సంవత్సరాల కాలంలో తరచు దాడులు చేస్తూ హింసకు దిగుతూ ప్రశాంత వాతావరణాన్ని కలుషితం చేస్తుంటే చట్టం తన పని తాను చేసుకుపోతుందన్నారు. అటువంటి అరాచకవాదుల్ని ప్రోత్సహిస్తూ వారి కోసం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పోలీస్ స్టేషన్‌ని ముట్టడించడం హాస్యాస్పదంగా వుందన్నారు. కొండబిట్రగుంటలో ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు తరచు గొడవలకు దిగుతున్నా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కేసులు పెట్టనీయకుండా రాజీ చేసిన సంఘటనలు చాలా వున్నాయన్నారు. ఇదే అదునుగా చేసుకొని పోలీస్ స్టేషన్‌ను ముట్టడించి అధికార పార్టీ నేతల్ని, రాజ్యాంగాన్ని ధిక్కరించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. బాధితుడి ఫిర్యాదు మేరకే పోలీసులు సెక్షన్లు నమోదు చేశారని వారిని ప్రశాంత వాతావరణంలో చర్చించి గ్రామంలో ప్రశాంత వాతావరణంలో వుండేలా ముందుకు పోతున్నామన్నారు. అటువంటి వాతావరణాన్ని వెనుకవేసుకుని వస్తే వారు చరిత్రహీనులవుతారని హెచ్చరించారు. సమావేశంలో కొండబిట్రగుంట ఆలయ కమిటీ మాజీ చైర్మన్ పాశం రవీంద్రబాబు, వైసిపి మండల యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, పార్టీ సీనియర్ నేతలు పత్రి అంకులయ్య, టి.రమణయ్యనాయుడు, ఎంపిటిసి సభ్యులు ఎ.కె.సుందర్‌రాజ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె.మన్సన్‌బాషా, కోఆప్షన్ సభ్యుడు నాయబ్ రసూల్, బోగోలు ఉపసర్పంచ్ ఎన్.జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాయిమందిరం నిర్వహణ సాయి సేవకులకే అప్పగింత



**బిట్రగుంట, అక్టోబరు 10 ప్రభాతవార్త** బోగోలు రాజా వీధిలోని స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ షిర్డీ సాయిబాబా నిర్వహణ బాధ్యతల్ని సాయి సేవకులకే అప్పగిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ కృష్ణకుమార్ బచ్చు దంపతులు వెల్లడించారు. బోగోలులోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో సాయి సేవకుల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన సోదరి స్వర్గీయ అమరా నిర్మించిన సాయిబాబా మందిర నిర్వహణ బాధ్యతల్ని, సాయిబాబా కళ్యాణమండప బాధ్యతల్ని సాయిసేవకులకే అప్పగిస్తున్నట్లు తెలిపారు. తమ తదనంతరం కూడా మందిరానికి అనుబంధంగా నిర్మించిన భవనాలు కూడా గుడి నిర్వాహకులకే ఆదాయ వనరుల కోసం ఇవ్వడం జరుగుతుందన్నారు. మూడు నెలల క్రిందట అమెరికా నుండి వచ్చిన ట్రస్ట్ చైర్మన్ దంపతులు బోగోలు మేజర్ పంచాయతీలో, కొండబిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలోఅన్నదాన సత్రం, కార్యనిర్వహణాధికారి కార్యాలయానికి ట్రస్ట్ నుంచి నిధులు మంజూరు చేశారు. తిరిగి విదేశాలకు వెళ్తున్నందుకు సాయి సేవకులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ ఆనంద్‌సాగర్, సాయిసేవకులు పాల్గొన్నారు.

## మహిళలు రక్తహీనతను అధిగమించాలి



**కావలి రూరల్, అక్టోబరు 10 ప్రభాతవార్త** సమాజంలో మహిళలు, గర్భవతులు పౌష్టికాహారం తీసుకొని రక్తహీనతను అధిగమించాలని కావలి వెంగళరావునగర్ అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ రమ్య తెలిపారు. డాక్టర్ రామ్‌సెంటర్ సహకారంతో సోమవారం అర్బన్ హెల్త్ సెంటర్‌లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ యోజన కార్యక్రమంలో భాగంగా మహిళల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ విటమిన్స్, మినరల్స్, మాంసకృతులు, ఆకుకూరలు అధికంగా తీసుకొని రక్తహీనతను అధిగమించాలన్నారు. అనంతరం ఉచితంగా విటమిన్ టానిక్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో గర్భకోశ వ్యాధి నిపుణురాలు డాక్టర్ భారతి, డాక్టర్ లక్ష్మి, లింగ నిర్ధారణ నిషేధ చట్టం కమిటీ సభ్యులు యం.మాలకొండారెడ్డి, పిహెచ్‌సి సివో డి.ప్రసాద్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, గర్భవతులు పాల్గొన్నారు.

## వృద్దులకు అన్నదానం చేయడం శుభపరిణామం



**వెంకటాచలం అక్టోబర్ 10 ప్రభాతవార్త** జన్మదిన వేడుకులు సందర్భంగా పేదలకు అన్నదానం ఏర్పాటు చేసి పండ్లు స్వీట్లు అందజేయటం మంచి శుభపరిణామంని, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. మండల పరిదిలో గొలగమూడిలోని విశాలాక్షి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు మండల టిడిపి అధ్యక్షులు గుమ్మడి రాజాయాదవ్ జన్మదిన సందర్భంగా విశాలక్షి వృద్ధులకు అన్నదానం కార్యక్రము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చేతులు మీదుగా వృద్ధులకు అన్నదానం వడ్డించారు. అనంతరం సోమిరెడ్డి మాట్లడుతూ ప్రతి ఏటా రాజాయాదవ్ జన్మదిన వేడుకులు ఘనంగా నిర్వహిస్తారని, పేదలకు సేవ కార్యక్రములు నిర్వహించడం అబీనందనీయమన్నారు. ఇలాంటి కార్యక్రములు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి రాజాయాదవ్‌కు జన్మదిన శుబాకాంక్షాలు తెలిపారు. అనికేపల్లి వినాయక స్వామి ఆలయంలో రాజా యాదవ్ పేరిటి యువత ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రములో టిడిపి జిల్లా ఉపాధ్యక్షలు కుంకాల నాగేంద్ర ప్రసాద్ యాదవ్, మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## భూములు పంచాలంటూ కలెక్టరేట్ వద్ద ధర్నా




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 10 ప్రభాతవార్త** రాపూరు మండలంలోని అర్హులైన గిరిజనులకు భూములు, ఇండ్లస్థలాలు అందజేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతుకూలీల సంఘం ప్రతినిధులు సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాపూరు మండలంలోని గుండూరుపల్లి సర్వేనెంబర్ 1064లో భూస్వాముల ఆక్రమణలో వున్న కొండ పోరంబోకు భూములను యానాదులకు పంచాలని,, రాపూరు తూర్పు అగ్గిర్తికట్టలోని సర్వేనెంబర్ 803-4లోని 68 సెంట్లలో నివశిస్తున్న గిరిజనులకు పట్టాలివ్వడంతోపాటు పక్కాగృహాలు నిర్మించి ఇవ్వాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ మేరకు నినాదాలు చేసిన అఖిల భారత రైతుకూలీ సంఘం ప్రతినిధులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్పందనలో అధికారులకు అందజేశారు.

## ఘనంగా ఈద్ మీలాదున్ నబి వేడుకులు



**వెంకటాచలం అక్టోబర్ 10 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్య క్షేత్రమైన కసుమూరు మస్తాన్‌వలీ దర్గాలో ఈద్ మీలాదున్ నబి వేడుకలు ముస్లీం ముజావర్లు అత్యంత వైభవంగా నిర్వహించారు. మస్తాన్ వల్లీకి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. మొహమ్మద్ మస్తాఫా, సల్లల్లాహు అలైహివ సల్లం పుట్టిన రోజున పురష్కరించుకోని ఈద్ మీలాగిన్ నబి వేడుకలు ఘనంగా భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పచ్చా జెండాలతో చేత పట్టుకోని మొహమ్మద్ ప్రవక్త గీతాలు అలపిస్తూ అల్లాహ్ అక్బర్ అనే నినాదాలతో హోరెత్తిస్తూ ర్యాలీ జూలస్ నిర్వహించారు. ఈసందర్బంగా దర్గా వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

## మానసిక దివ్యాంగులకు అన్నదానం



**వెంకటాచలం అక్టోబర్ 10 ప్రభాతవార్త** వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్ ప్రక్కన ఉన్న సెయింట్ జ్యూడ్స్ మానసిక దివ్యాంగుల కేంద్రములో వికలాంగులకు అన్నదానం ఏర్పాటు చేశారు. నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాళెం, గ్రామానికి చెందిన నాయదు సుమంత్‌రెడ్డి జన్మదినాన్నా అయన తల్లిదండ్రులు సురేంద్రరెడ్డి, ప్రసున్నమ్మ దంపతులు ఆద్వర్యంలో మానసిక దివ్యాంగుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.

## ప్రభుత్వ భవనాలనుంచి సచివాలయ సేవలు




జలదంకి, అక్టోబర్10, ప్రభాతవార్త: జలదంకి ఒకటి, రెండు సచివాలయాల సిబ్బంది ఇకనుంచి ప్రభుత్వ భవనాలనుంచి సేవలందించనున్నారు. ఇప్పటి వరకు ప్రవేటు కార్యాలయాలలో అంతంతమాత్ర వసతులమధ్య విధులు నిర్వహిస్తూ సిబ్బంది ఇబ్బందులెదుర్కొన్నారు. సర్కారు బిల్డింగులు పూర్తయి మొన్న దసరా రోజున ఉదయగిరి ఎం.ఎల్.ఎ మేకపాటి. చంద్రశేఖరరెడ్డి తన చేతులమాదుగా ప్రారంభించారు. సోమవారం ఫర్నీచర్ తదితరాలు నూతన కార్యాలయంలోకి తరలించారు. దీంతో అన్ని వసతులున్న మన బిల్డింగ్‌లోకి మారామని సిబ్బంది సంతోషం వ్యక్తంచేశారు. అర్జీదారులకు కూడా ఈవిషయం తెలిసి స్థానిక ఆయుర్వేద ఆసుపత్రి సమీపంలోని కార్యాలయానికి తరలిరావడం కనిపించింది. దీంతో గ్రామస్తులతోపాటు అందరూ ఆనందం వ్యక్తంచేస్తున్నారు.

## ఈ నెల 23 నుంచి ధన్వంతరి జయంతి ఉత్సవాలు



**నెల్లూరు టౌన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** ఈ నెల 23వ తేది నుంచి ధన్వంతరి జయంతి ఉత్సవాలు జిల్లాలో ప్రారంభమవుతాయని శ్రీ ధన్వంతరి నాయి బ్రాహ్మణుల ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.శ్రీకుమార్ తెలిపారు. సోమవారం నెల్లూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసుకున్న విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొలిసారిగా ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని, ఈ నెల 23న ఉత్సవాలు ప్రారంభమై నవంబరు 21వ తేది వరకు జిల్లా కేంద్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఆయుర్వేద వైద్యానికి ఆది పురుషుడైన శ్రీ ధన్వంతరి జయంతి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధమైందన్నారు. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని నాయి బ్రాహ్మణులు అందరూ తమ తమ గ్రామాల, మండలాల నుంచి నియోజకవర్గంలో జరిగే ఈ ఉత్సవాలకు తప్పనిసరిగా హాజరై జయప్రదం చేయాల్సిందిగా నాయిబ్రాహ్మణ ఐక్య వేదిక ద్వారా ఆయన కోరారు. జిల్లాలోని నాయి బ్రాహ్మణ ఎంప్లాయిస్ సొసైటీ గ్రామీణ వైద్యులు, వృత్తిదారులు వాయిద్య కళాకారులు అన్ని రంగాల్లో ఉన్నటువంటి నాయిబ్రాహ్మణులందరూ ఒక ఐక్యవేదికగా ఏర్పడి ఈ ధన్వంతరి ఉత్సవాలను ఈ నెల 23వ తేది ఆదివారం నెల్లూరు నగరం నవాబుపేటలోని మద్దులూరి వీర రాఘవయ్య కళ్యాణ మండపం నందు ఉదయం 9 గంటల నుంచి ఉత్సవాలను ఘనంగా ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధన్వంతరి నాయి బ్రాహ్మణులు ఐక్యవేదిక సలహాదారులు వి.రామచంద్రమూర్తి, కె.నాగేశ్వరరావు, తదితర నిర్వాహకులు పాల్గొన్నారు.

## ప్రోత్సాహకాలకు షరతులపై నిరసన




**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 10 ప్రభాతవార్త** కులాంతర వివాహాలు చేసుకున్నవారికి ప్రోత్సాహకాలు అందజేసే విషయంలో ప్రభుత్వం పలు షరతులు విధించడాన్ని నిరసిస్తూ దళిత సంఘర్షణ సమితి ప్రతినిధులు ఎస్.మల్లి నేతృత్వంలో సోమవారం కలెక్టరేట్‌లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ కులాంతర వివాహాలు చేసుకున్నవారికి రూ. లక్ష రూపాయల ప్రోత్సాహక బహుమతి ప్రకటించిన ప్రభుత్వం టెన్త్ పాసై వుండాలని..మూడెకరాలకు మించి డి-ఫారమ్ భూమి వుండకూడదని, నెలకు 250 యూనిట్లకు మించి విద్యుత్ వాడివుండకూడదని ఇలా పలు షరతులు విధించడం దారుణమన్నారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి సంబంధించిన పథకాలన్నీ నిలిపివేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా కులాంతర వివాహాలు చేసుకున్నవారికి ప్రోత్సాహక నగదు బహుమతి ఇస్తామని ప్రకటించి అందుకు ఇన్ని ఆంక్షలు విధించడం విడ్డూరంగా వుందన్నారు. ఆయా షరతులు తొలగించి జిల్లాలో కులాంతర వివాహాలు చేసుకున్న 622 జంటలకు తక్షణమే ప్రోత్సాహక నగదు అందజేయాలని మల్లి డిమాండ్ చేశారు. ఈ మేరకు నినాదాలు చేసిన దళిత సంఘర్ణణ సమితి ప్రతినిధులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని స్పందనలో అధికారులకు అందజేశారు.

## ఆదరణ కేంద్రంలో వసతుల కల్పనకు కృషి

**బిట్రగుంట, అక్టోబరు 10 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆదరణ కేంద్రంలో మౌలిక వసతుల కల్పనకు తాను, తన స్నేహితులతో కలిసి అభివృద్ది పనులు చేపట్టనున్నట్లు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ కాంద్ర సతీష్‌నాయుడు చెప్పారు. ఆదరణ కేంద్రంలో సోమవారం 15 వేల రూపాయలు విలువ చేసే నిత్యావసర వస్తువుల్ని నిర్వాహకులు కె.సింహాద్రిరావు దంపతులకు ఆయన అందించారు. ఇటీవల తీవ్ర దాహంతో తాగునీటి కొరత ఎదుర్కొంటున్న ఆదరణ కేంద్రంలో బోర్‌వెల్ ఏర్పాటు చేశామని తెలిపారు. అనాథలకు, వృద్దులకు, హెచ్‌ఐవి బాధితులకు మరిన్ని వసతులు కల్పించేందుకు తాము ఎల్లప్పుడు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా దాతకు నిర్వాహకులైన సింహాద్రిరావు దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. పీట్ల ప్రత్యూష్, రమేష్, రవి పాల్గొన్నారు.

## ఎన్‌జిఓ సంఘనేతకు ఏపిఆర్ఎస్ఏ నేత పరామర్శ



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 10 ప్రభాతవార్త** గుండెపోటుకు గురై సర్జరీ చేయించుకున్న ఏపిఎన్ఎన్‌జి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి పెంచలరావును ఏపిఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు-ఏపిజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు పరామర్శించారు. జిల్లా పర్యటనలో వున్న బొప్పరాజు సోమవారం నెల్లూరు భక్తవత్సలనగర్‌లోని పెంచలరావు నివాసానికి వెళ్ళి ఆయన్ని పరామర్శించడం గమనార్హం.

## రూరల్ మండలం అభివృద్ధిపై ఎమ్మెల్యేకు ఇంత చిన్నచూపా



**కావలి, అక్టోబరు 10 ప్రభాతవార్త** 5 కోట్ల 40 లక్షల రూపాయల వ్యయంతో మంజూరైన రోడ్ల పనులను మూడేళ్లు అయినా పట్టించుకోకపోవడం పట్ల కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ఇంత చిన్నచూపా అని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ధ్వజమెత్తారు. సోమవారం కావలి పంచాయతీరాజ్ కార్యాలయానికి టిడిపి నేతలతో మాలేపాటి వెళ్లారు. పంచాయతీరాజ్ డిఇని నిలదీశారు. అభివృద్దిపై ప్రశ్నల వర్షం కురిపించారు. కావలి డివిజన్‌లో ఎఐబి గ్రాంట్ క్రింద వంద కోట్ల ప్యాకేజితో రోడ్ల పనులకు టెండర్లు పిలవడం జరిగిందన్నారు. 12 మండలాలకు సంబంధించి విడుదలైన ఈ నిధులతో 11 మండలాలలో పనులు జరుగుతున్నాయన్నారు. ఒక్క కావలి రూరల్ మండలంలో మాత్రమే పనులు చేయడం లేదన్నారు. రోడ్ల పనులకు టెండర్లు ఖరారైనా పనులు చేయకపోవడం పట్ల ఎమ్మెల్యే, అధికారులపై ఆయన విమర్శలు గుప్పించారు. గత మూడున్నర సంవత్సరాలుగా కావలి రూరల్ మండలంలోని రోడ్లు అస్తవ్యస్తంగా మారిపోయాయన్నారు. అభివృద్ధి చేద్దామన్న పాపానపోలేదన్నారు. ప్రమాదాలకు నిలయంగా ఈ రోడ్డు మారిపోయాయన్నారు. ప్రజలు రాకపోకలు సాగించలేక అవస్థలు పడుతున్నారన్నారు. రోడ్లు అభివృద్ధి చేపట్టాలని వినతులు ఇచ్చినా, నిరసనలు వ్యక్తం చేసినా పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజలు పడుతున్న అవస్థలు చూసైనా వెంటనే రోడ్లు అభివృద్ధి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కావలి రూరల్ మండలంలో 5 కోట్ల 40 లక్షల రూపాయలతో రోడ్ల అభివృద్ధి పనులకు టెండర్లు ఖరారయ్యాయన్నారు. ఈ మండలంలోని బట్లదిన్నెకు 2 కోట్ల 40 లక్షలు, జువ్విగుంటపాళెం రోడ్డుకు కోటి రూపాయలు, కొత్తపల్లి రోడ్డుకు కోటి రూపాయలు, వెంకటేశ్వపురం రోడ్డుకు కోటి రూపాయిలు కేటాయించడం జరిగిందన్నారు. 2019లో ఈ పనులకు టెండర్లు ఖరారయ్యాయన్నారు. ఇప్పటికి కూడా పనులు ప్రారంభించలేదన్నారు. ఇప్పటికైనా ప్రజలు రాకపోకలు సాగించేందుకు రోడ్లను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. మీనమేషాలు లెక్కపెడితే ఉద్యమాలు, నిరసనలు నిర్వహించి అధికారుల, పాలకుల అసమర్ధతను చాటిచెబుతామని హెచ్చరించారు. కావలి రూరల్ మండల ప్రజలు ఇప్పటికైనా ఆలోచించాలని ఆయన కోరారు. తుమ్మలపెంట రోడ్డు దుస్థితిని తెలియజెప్పేందుకు తాము బురద రోడ్డులో నిరసన వ్యక్తం చేస్తే పందులు పొర్లాడుతున్నాయని కామెంట్లు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. అన్ని గమనిస్తున్నామని తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన తనదైన శైలిలో హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, మన్నవ రవిచంద్ర, జ్యోతిబాబురావు, బొట్లగుంట శ్రీహరినాయుడు, దేవకుమార్ మాదిగ, మంచాల ప్రసాద్, ఎస్.కె.మస్తాన్, ఆత్మకూరి నాగరాజు, మొగిలి కల్లయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణ బలిజల అభ్యున్నతికి పాటుపడతాం




**కావలి, అక్టోబరు 10 ప్రభాతవార్త** కృష్ణ బలిజ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పాటు పడతామని నూతనంగా ఎన్నికైన ఈ సంఘం నేతలు తెలిపారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కృష్ణ బలిజ సంఘం గౌరవాధ్యక్షులు పాశం వెంకట శేషయ్య, జిల్లా అధ్యక్షులు చెన్నంశెట్టి పెంచలయ్య, ప్రధాన కార్యదర్శి పాశం నరసింహారావు, కోశాధికారి రమణయ్య, కార్యనిర్వహణ కార్యదర్శి దుర్గాప్రసాద్, కావలి పట్టణ కమిటీ అధ్యక్షులు కావేటి చినకోటయ్య, ప్రధాన కార్యదర్శి తమిశెట్టి వెంకట రమణయ్య, కోశాధికారి గోపిశెట్టి హజరత్, ఉపాధ్యక్షులు యర్రంశెట్టి గోపాల్, పసుపులేటి చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు సుబ్రమణ్యం, చెన్నంశెట్టి గిరిబాబు, పాశం సుబ్బారావులు పాల్గొని మాట్లాడారు. కృష్ణ బలిజ కులస్తులు ఆర్థికంగా, సామాజికంగా ఎంతో వెనుకబడి వున్నారన్నారు. అత్యధిక శాతం మంది నిరుపేదలన్నారు. వీరి జీవనస్థితిగతులు మెరుగుపడాలంటే పిల్లల్ని విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. కార్పొరేషన్ ద్వారా నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఉద్యోగవకాశాలు కల్పించే విధంగా బిసి డి నుండి ఎ కేటగిరికి ప్రభుత్వం మార్చేలా పెద్దల సహకారంతో కృషి చేస్తామన్నారు. నిన్న జరిగిన 6వ రాష్ట్ర మహాసభలో తెలుగుదేశం పార్టీ నాయకులు 6 లక్షల 50 వేల రూపాయలు భవన నిర్మాణానికి విరాళాలు ప్రకటించారన్నారు. కృష్ణ బలిజ సంఘం సభలు, సమావేశాలు, వివాహ వేడుకలు జరుపుకునేలా దాతల సహకారంతో భవనాన్ని నిర్మిస్తామన్నారు.

## తహసిల్దార్ కార్యాలయం ఎదుట బిజెపి ఆందోళన



**వింజమూరు, అక్టోబర్10, ప్రభాతవార్త:** వింజమూరు బిజెపి ఆధ్వర్యంలో రెవెన్యూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూములుగా విక్రయిస్తున్నవారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు దేగా మధు , జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పులిచర్ల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన చేపట్టారు. ఈసందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ వింజమూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 131,132 ప్రభుత్వ భూమిని గతంలో పేదలకు వ్యవసాయం చేసుకొని జీవించేందుకు పంపిణీ చేశారన్నారు. కానీ సదరు పొలాన్ని పొందిన కుటుంబ సభ్యులు వ్యవసాయేతర భూమిగా చేసి ప్లాట్లు పెట్టి లక్షల్లో విక్రయిస్తున్నారని వారిపై రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం సుమారు 10 కోట్ల రూపాయల విలుగల భూమిని షేక్ తాటిచెట్ల కుటుంబ సభ్యులు రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్నారు. ఈవిషయంపై జిల్లా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కదిరి వెంకటరంగారావ్, మండల ప్రధానకార్యదర్శి మెంటా రమేష్, వింజమూరు మండల బిజెపి మాజీ కన్వీనర్ గున్నం ప్రసాద్‌రెడ్డి, బిజెవైఎం నాయకులు కొమ్మి శ్రీనివాసులునాయుడు , మనం హరీష్, కృష్ణారెడ్డి, కడప మధు, మీనమ్మ, ముంతా ఉమామహేశ్వరరావ్, మహబూబ్‌బాషా, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జేసీని కలిసిన ఏపిఆర్ఎస్ఏ రాష్ట్రనేత



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 10 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షు లు-ఏపిజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు సోమవారం జాయింట్‌కలెక్టర్ రోణంకి కూర్మ నాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా పర్యటనలో వున్న బొప్పరాజు క్యాంప్ కార్యాలయంలో జేసీని కలిసి జిల్లాలో రెవెన్యూ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను..రీ-సర్వేకి సంబంధించి పడుతున్న పని ఒత్తిడి గురించి, త్వరలో జరుగునున్న రాష్ట్ర రెవెన్యూఉద్యోగుల క్రీడలపై చర్చించారు. ఆయన వెంట ఏపిఆ ర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు అల్లంపాటిపెంచలరెడ్డి, మురళి, అనిల్, గోపి, శేషయ్య, డేనియల్ తదితరు లున్నారు.

## బొప్పరాజుతో ఎమ్మెల్సీ అభ్యర్థి భేటీ



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 10 ప్రభాతవార్త** తూర్పురాయలసీమ వైసీపీ పట్టభద్రుల నియోజకవర్గ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి సోమవారం రాష్ట్ర రెవెన్యూసర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు-ఏపిజేఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లుతో బేటీ అయ్యారు. జిల్లా పర్యటనలో వున్న బొప్పరాజును కలిసిన పేర్నాటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వా ల్సింది గా కోరారు.

## స్పందనకు పోటెత్తిన అర్జీదారులు



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 10 ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన స్పందన కార్యక్రమానికి అర్జీదారులు పోటెత్తారు. వ్యక్తిగత సమస్యలు పరిష్క రించాలని...సామూహిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా నలుమూలల నుండి వచ్చిన అర్జీదారులు ఈ సందర్భంగా అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబుతోపాటు జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, డిఆర్వో వెంకటనారాయణమ్మలు ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు.

**జీతాలిప్పించాలంటూ వన్‌స్టాప్ సెంటర్ సిబ్బంది వినతి** జిల్లాలో స్త్రీశిశుసంక్షేమశాఖ పరిధిలోని వన్‌స్టాప్ (సఖి) సెంటర్‌లో పనిచేస్తున్న తమకు 20 నెలలుగా ఇవ్వాల్సిన జీతాలు ఇప్పించాలని కోరుతూ అక్కడ పని చేస్తున్న 18 మంది సిబ్బంది స్పందనకు వినతిపత్రం అందజేశారు. జీతాలు మరియు రెన్యువల్ సమస్య రాష్ట్రంలో ఒక్క నెల్లూరుజిల్లాలో తప్ప మరెక్కడా లేదని ఆ వినతిపత్రంలో పేర్కొన్న వారు తమకు రావాల్సిన 20 నెలల జీతాలిప్పించడంతోపాటు రెన్యువల్ చేయాలన్నారు.

**కల్లుగీత కార్మికులకు శాశ్వత లైసెన్స్‌లకై మనవి** జిల్లాలోని కల్లుగీత కార్మికులకు శాశ్వత ప్రాతిపదికన లైసెన్స్‌లు ఇప్పించాలని కోరుతూ బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు ముక్కు రాధాకృష్ణగౌడ్ స్పందనకు వినతిపత్రం అందజేశారు. కల్లుగీత కార్మికులకు సంబంధించి వున్న లైసెన్స్‌ల కాలపరిమితి గతనెల 30తో ముగియగా కొత్త లైసెన్స్‌లు నేటికీ మంజూరు చేయలేదన్నారు. ఇక గడచిన ఏడాదిలో జిల్లాలో 50 మంది కల్లుగీత కార్మికులు మరణించడం అనేకమంది అంగవైకల్యం పొందడం జరిగిందన్న ఆయన వీరికి ట్రీ క్లైయింబర్సు ఇప్పించాలన్నారు. అదేవిధంగా ప్రతి గీత కార్మిక సొసైటీకి పదెకరాల పొలం కేటాయించి తాటి, ఈత, కొబ్బరి వనాలను పెంచాలన్నారు.

**నెల్లూరు జీజీహెచ్‌లో సమస్యలు పరిష్కరించాలంటూ వినతి** నెల్లూరులోని జీజీహెచ్‌లో పూర్తిస్థాయిలో మౌళిక వసతులు కల్పించాలని..ఎంఆర్ఐ, సీటీ స్కాన్, అల్ట్రా సౌండ్ స్కాన్, ఎక్స్‌రే రీడింగ్ మిషన్ తదితరాలను ఏర్పాటుచేయడంతోపాటు రేడియాలజిస్ట్, అవసరమైన మేర డాక్టర్ల నియామకం జరపాలని, కార్డియాలజీ, న్యూరాలజీ విభాగాలు ఏర్పాటుచేయాలని కోరుతూ డివైఎఫ్ఐ ప్రతినిధులు స్పందనకు వినతిపత్రం అందజేశారు. ఇక ఆసుపత్రిలో లిఫ్టులు తరచుగా రిపేర్లకు గురవుతున్నందున రోగులు ఇబ్బందులు పడుతున్నారని. రోగులకు అవసరమైన వీల్‌చైర్లు అందుబాటులో లేవని వారా వినతిపత్రంలో పేర్కొన్నారు.

**మైనారిటీ గురుకుల పాఠశాల ప్రారంభించాలంటూ వినతి** నెల్లూరురూరల్ పరిధిలోని అక్కచెరువుపాడులో నిర్మించిన మైనారిటీ గురుకుల పాఠశాలను త్వరితగతిన ప్రారంభించాలని కోరుతూ ముస్లిమ్ ప్రజాసంఘాల సమైఖ్య ప్రతినిధులు స్పందనకు వినతిపత్రం అందజేశారు. గురుకుల పాఠశాల ప్రస్తుతం నెల్లూరు ఆటోనగర్‌లోని ఓ ప్రైవేట్‌భవనంలో కొనసాగుతోందని పురాతనమైన ఆ భవనంలో కనీస వసతులు లేనందున 250 మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అక్కచెరువుపాడులో నూతన భవనం, అధ్యాపకుల క్వార్టర్స్ నిర్మించిన నేపథ్యంలో త్వరితగతిన వాటిని ప్రారంభించి గురుకుల పాఠశాలను అక్కడకు మార్చాలన్నారు.

**ఉద్యోగులను క్రమబద్దీకరించాలంటూ వినతి** వివిధ ప్రభుత్వశాఖలలో 25.11.1993కు నియమించబడి టైమ్ స్కే ల్ పొందుతున్న ఉద్యోగుల సర్వీస్‌ను క్రమబద్దీకరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఏనుగు రమణారెడ్డి స్పందనకు వినతిపత్రం అందజేశారు. క్రమబద్దీకరించకుండానే ఉద్యోగవిరమణ చేసిన వారి కుటుంబాలకు గ్రాడ్యుటీ, పెన్షన్ ఇవ్వాలని. మరణించిన ఉద్యోగులకు సంబంధించి వారి వారసులకు కారుణ్య నియామకాలు ఇప్పించాలన్నారు.

## మంత్రులు, ఎమ్మెల్యేల బిడ్డలు వ్యాపారాలు చేయకూడదా?



**బుచ్చి అక్టోబర్ 10 ప్రభాతవార్త** మంత్రులు,ఎమ్మెల్యేల బిడ్డలు వ్యాపారాలు చేయకూడదా ! వారు ఆర్థికంగా ఎదగకూడదా! అని కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రశ్నించారు.కొట్టాలు గ్రామంలో జరిగిన గడపగడపకు కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు స్వగ్రహంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు రంగారెడ్డిజిల్లా మంచిర్యాలలో తన కుమారుడు రజిత్‌కుమార్‌రెడ్డి ఇల్లు కట్టుకుంటుంటే దానిపైన టిడిపి అనుకూల చానల్ దుష్ప్రాచారం చేస్తుందని ఆయన విమర్శించారు.ఆఛానల్ యజమాని జీవిత చరిత్ర ఏమిటో తనకు తెలుసునని ఆయన హితవు తెలిపారు.చిత్తూరు జిల్లాలో దుస్తులు అమ్ముకునే ఆయన కోట్లరూపాయాలు ఏలా సంపాదించాడో చెప్పాలని ఆయన ప్రశ్నించారు.నాకుమారుడు రజికుమార్‌రెడ్డికి ఆయన మామ స్థలం తీసిస్తే అందులో ఇల్లు కట్టుకుంటున్నాడని ఆయన స్పష్టం చేశారు. నాపైన కావాలని బురదజల్లాలని నేను ఇసుకమాఫియా దగ్గర,గ్రావిల్ మాఫియా దగ్గర డబ్బులు తీసుకుంటున్నట్లు ప్రచారం చేస్తున్నారని దానిని ఆఛానల్ వారు నిరూపిస్తే రాజకీయాల నుండి నిష్కమిస్తానని అన్నారు. నాకుమారుడు కి30 కోట్లు పెట్టి ఇల్లు కట్టి ఇస్తున్నాడని లేనిపోని నిందవేశారని దాని ఎస్టిమేషన్ ఎంతో తెలుసుకొని మాట్లాడాలని అన్నారు.మంత్రులు,ఎమ్మెల్యేల బిడ్డలు ఏదైనా ఇల్లుకట్టుకున్నా,వ్యాపారాలు చేసిన వెంటనే నిందవేసేయడం కొంతమందికి అలవాటు అయిపోయిందని విమర్శించారు .నారాలోకేష్ వ్యాపారాలు చేసి ఆర్థిక స్థిరపడిని,పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుమారుడు దినేష్‌రెడ్డి వ్యాపారాలు చేసి ఆర్థిక స్థిరపడ్డా తప్పులేదని అందరు హర్షిస్తారని అన్నారు. కాని లేని నిందలు వేయడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. గడగడపకు కార్యక్రమంలో భాగంగా ఆయన కొట్టాలు గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి ప్రజలతో మమేకమై వారికి కరపత్రాలు పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో ఎన్‌డిఎన్ చైర్మన్ వీరిచలపతిరావు,పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి,జిల్లా పశుసంవర్ధకశాఖ చైర్మన్ గొలపల్లి విజయ్‌కుమార్, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాంతమ్మ, ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు ,ఎంపిడిఒ నరసింహరావు,ఎపిఎం లలితారెడ్డి,ఇప్పగుంట విజయ్‌బాస్కర్‌రెడ్డి,మేనకూరు సీతారామిరెడ్డి,మోర్ల మురళీ, కత్తిమహేష్ ,కోడూరు మదుసూదన్‌రెడ్డి,వడ్డిపాళెం నరసింహులు ( బాబు),చల్లాయపాలెం సర్పంచ్ రజినికాంత్,తమ్మిరెడ్డి మల్లికార్జున, సిఐ కోటేశ్వరరావు,ఎస్ఐ వీరప్రతాప్, పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## బంగారు వ్యాపారస్తులను మోసం చేస్తున్న వ్యక్తి అరెస్ట్



**కావలి, అక్టోబరు 10 ప్రభా తవార్త** బంగారు వ్యాపా రస్తులకు మోసపు మాటలు చెప్పి బంగారు వస్తువుల్ని దొంగిలిస్తున్న దొంగను చా కచక్యంగా అరెస్ట్ చేసి అతని వద్ద వున్న లక్షా 40 వేల రూపాయలు విలువ చేసే 38 గ్రాముల తూకం కల్గిన నాలుగు బంగారు బ్రాస్‌లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు కావలి ఇన్‌చార్జ్ డిఎస్పీ కండే శ్రీనివాసులు తెలిపారు. సోమవారం రాత్రి కావలి డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లా డారు.కావలి పట్టణ విష్ణాలయం వీధిలోని అమరా గోల్డ్ బంగారు షాపులో ఈ ఏడాది జూన్ 9వ తేదిన ప్రకాశం జిల్లా ముల్లుమూరు మండలం పులిపాడు తండా బృందావనంకు చెందిన బుక్యా భాస్కర్‌నాయక్ అలియాస్ స్వామినాయక్ అలియాస్ భాస్కర్ అనే వ్యక్తి వెళ్లి నాలుగు బంగారు బ్రాస్‌లెట్లు తీసుకొని తన అమ్మకు చూపించి వస్తానని గుమస్తాను కూడా తన వెంట పంపమని చెప్పాడన్నారు. ఈ వ్యక్తికి బ్రాస్‌లెట్లు ఇచ్చి గుమస్తాను పంపాడన్నారు. గుమస్తా చలపతిరావును జనతాపేటలోని ఒక అపార్ట్‌మెంట్‌కు తీసుకు పో యి ఇక్కడే వుండు ఇప్పుడు చూపించి వస్తానని చెప్పి ఈ దొంగ పారిపోయాడన్నారు. ఆనాడు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో షాపు యజమాని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదును పురస్కరించుకొని కేసు కూడా నమోదు చేశామన్నారు. ఈ దొంగను పట్టుకొని విచారించగా వినుకొండ పట్టణం, మార్టూరు ప్రాం తాలలో కూడా ఇదే విధంగా మోసం చేసి బంగారు ఆభరణాలు పట్టుకెళ్లాడన్నారు.అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పర్చగా రిమాండ్ ఇచ్చారన్నారు. ఈ దొంగను పట్టుకోవడంలో పట్టణ సిఐ, ఎస్ఐ మహేంద్ర యాదవ్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, కానిస్టేబుళ్ళు శ్రీహరి, ఖాదర్‌వలిలు కృషి చేశారన్నారు. వీరిని డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. కావలిపట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు, ఎస్ఐ మహేంద్ర యాదవ్‌లు పాల్గొ న్నారు.

**లోన్ యాప్‌పై ప్రజలకు అవగాహన...** జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు సచివాలయాలలో పనిచేస్తున్న మహిళా పోలీసుల ద్వారా ఇంటింటికి వెళ్లి లోన్ యాప్స్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపడుతున్నామని కావలి ఇన్‌చార్జ్ డిఎస్పీ కండే శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల ఆన్‌లైన్ మోసాలకు ఎంతో మంది నష్టపోతున్నారన్నారు. ఓటిపి నెంబరు ఎవరికి చెప్పవద్దన్నారు. తక్కువ ధరకు బంగారు బిస్కెట్లు ఇస్తామని వస్తున్నారని వారిని నమ్మవద్దన్నారు. 2 వేల రూపాయల నోట్లు మార్చేందుకు కొంతమంది ఆశ చూపిస్తున్నారని ఈ మోసగాళ్ల బారనపడవద్దని డిఎస్పీ తెలిపారు. పట్టణంలోని ప్రతి పది ఇళ్లకు సచివాలయ మహిళా పోలీస్ వెళ్లి జరుగుతున్న మోసాలు వివరిస్తూ వారి బారినపడవద్దని అవగాహన కల్పిస్తారన్నారు.

## ముందస్తు సమాచారం ఇవ్వకుండా ఆక్రమణలు తొలగించడం సరికాదు



**బుచ్చి అక్టోబర్ 10 ప్రభాతవార్త** ముందస్తు సమాచారం ఇవ్వకుండా చెన్నూరురోడ్డులో ఆక్రమణలు తొలగిం చడం దారుణమని అఖిల పక్షం నాయకులు టిడిపి నాయకులు ఎం.వి శేషయ్య ఖండించారు.తహసిల్దారు కార్యాలయం వద్ద జరిగిన ఆందోళన కార ్యక్రమంలో ఆయన మాట్లాడుతు చెన్నూరురోడ్లు,ఆర్అండ్‌బిదా లేక పంచాయితీరాజ్‌ది ఏ శాఖకు సంబంధించినదని ఆయన ప్రశ్నించారు. ఆక్రమణలు తొలగింపు పేరుతో ఇష్టా ను సారంగా ధ్వంసం చేశారని వారు ఆరోపించారు. అనంతరం బిజెపి నాయకులు కాసా శ్రీనివాసులు మాట్లాడుతు చెన్నూరురోడ్డులో పాత వాటర్‌పైపులున్నాయి.కట్టాల్సిన బ్రిడ్జిలు వున్నాయి. వీటన్నింటిని పరిగణలోకి తీసుకోకుండా హడావుడిగా ఆక్రమణలు తొలగించడం ఏమిటని ప్రశ్నించారు. చెన్నూరు రోడ్లులో సెంట్రల్ లైటింగ్ ఏలా కుదరుతుందని ప్రశ్నించారు. భవననిర్మాణ నాయకులు విజయకృష్ణా మాట్లాడుతు రెవిన్యూ వారి చేత సర్వే చేయించకుండా ప్రవేటు వారి చేత సర్వే చేయించడం ఏమిటిని ఆయన ప్రశ్నిం చారు. అక్రమంగా ఇళ్లన్ని ద ్వంసం చేశారని విమర్శించారు.ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు జూగుంట పురుషోత్తమ్, సిపిఎం నాయకులు చల్లకొలుసు మల్లికార్జున,బిజెపినాయకులు ఇనుగూరు బాలయ్య,ముల్లంగి వెంకటేశ్వర్లుమాటేటి రత్నప్రసాద్,వ్యాపారస్తులు విజయశాంతి వెంకటేశ్వర్లు,నున్నా సుధాకర్,సతీ ష్,బాస్కర్,గాదంశెట్టి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల ఉత్తర కాలువలో గుర్తుతెలియని మృతదేహం



**మర్రిపాడు, అక్టోబర్10, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం డిసిపల్లి సమీ పంలో ఉత్తరకాలువలో అనుమానాస్పదంగా పడి ఉన్న ఓ మృతదేహాన్ని సో మవారం సాయంత్రం మర్రిపాడు పోలీసులుకు కనుగొన్నారు. సుమారు 60 సంవత్సరాల వయసు కలిగి అనుమానాస్పదంగా మృతిచెంది ఉన్న మహిళ మృతదేహం సోమశిల ఉత్తర కాలువ నీటి ప్రవాహంలో కొట్టుకొని వస్తుండగా డిసిపల్లి సమీపంలో వెన్నవాడవైపు వెళ్ళే మార్గంలో బ్రిడ్జ వద్ద స్థానికులు ఈ మృతదేహాన్ని కనుగొన్నారు. సమాచారాన్ని మర్రిపాడు పోలీసులకు అందించడంతో మర్రిపాడు ఎస్ఐ రాజేష్‌తన సిబ్బందితో సంఘటనా ప్రాంతానికి వచ్చి స్థానికుల సహకారంతో కాలువలో నుంచి మృతదేహాన్ని వెలుపలికి తీశారు. మృతురాలికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని మర్రిపాడు పోలీసులు తెలిపారు.

## అనుమానాస్పద కేసును చేధించిన పోలీసులు




**మర్రిపాడు, అక్టోబర్10, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లి వద్ద ఇటీవల జరిగిన ఓ అనుమానాస్పద మృతికేసును పోలీసులు చాకచక్యంగా చేధించినట్లు ఆత్మకూరు డియస్పీ పి.వెంకటేశ్వరరావ్ తెలిపారు. మర్రిపాడు పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఆయన ఆత్మకూరు సిఐ నాగేశ్వరరావ్‌తో కలిసి విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపరాళ్ళ లోడుతో నంద్యాల నుండి నెల్లూరుజిల్లా కలువాయికి అశోక్, ప్రసాద్ అనే ఇద్దరు కూలీలు బయలుదేరారని మార్గ మధ్యంలో ప్రసాద్ అశోక్‌ను కొట్టి వెనుక వస్తున్న లారీ కింద పడేశాడని దాంతో అశోక్ అక్కడికక్కడే మృతిచెందాడని దాంతో ముందు యాక్సిడెంట్‌గా పోలీసులు కేసు నమోదు చేశారు.మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో పోలీసులు ప్రసాద్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా తన భార్యతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడన్న నెపంతో అశోక్‌ను హత్యచేశానని తెలిపాడని పోలీసులు వెల్లడించారు. కేసును చేధించిన ఆత్మకూరు , రాపూరు సిఐలను , ఎస్ఐ రాజేష్‌ను జల్లా ఎస్పీ విజయారావ్ అభినందించారని డియస్పీ వెంకటేశ్వరరావ్ తెలిపారు.

## ఆర్భాటం తప్ప అభివృద్ధి ఉండదు



**నెల్లూరు టౌన్, అక్టోబరు 10, ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీది ఆర్భాటాలు తప్ప అభివృద్ధి ఉండదని గడిచిన మూడేళ్లలో అభివృద్ధి ఎంత మాత్రం జరిగిందో ప్రజలందరూ చూస్తూనే ఉన్నారని తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి హయాత్ బాబా తీవ్ర స్థాయిలో ఆరోపణలు వెల్లడించారు. సోమవారం నెల్లూరు నగరంలోని బారాషహీద్ దర్గా ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ దర్గా ప్రాంగణంలో రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి కేవలం ఆర్భాటాలు తప్ప అభివృద్ధి మాత్రం శూన్యం అని అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మేయర్‌గా అబ్దుల్ అజీజ్ ఘాటు నిర్మాణం, ముసాఫిర్ ఖానా రోడ్డు, పారిశుధ్య కార్యక్రమాలు అన్ని జరిగాయంటే అది కేవలం అబ్దుల్ అజీజ్ చేసినవే అన్నారు. గతంలో 9 మంది వాచ్‌మెన్‌లు నిరంతరం పారిశుధ్య కార్యక్రమం జరిపేవారని, దర్గా ప్రాంగణమంతా నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ మరిచారని ఆరోపించారు. బారాషహీద్ దర్గా మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉందా లేకపోతే ఒక మిలిటెంట్‌ల లాగా విభజించారా అని మండి పడ్డారు. గతంలో మేయర్‌గా అబ్దుల్ అజీజ్ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పుడల్లా మత గురువులతో మత పెద్దలతో సంప్రదింపులు చేశారే తప్ప వాళ్లకు బహిరంగంగా రాజకీయాలు చేయలేదన్నారు. మత గురువులతో రాజకీయాలు చేయడం మంచి పద్ధతికాదన్నారు. ఇకనైనా మైనారిటీ కమ్యూనిటీ, మత గురువులతో రాజకీయాలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. నగర మైనారిటీ అధ్యక్షుడు సాబీర్‌ఖాన్ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి బారాషహీద్ దర్గాను రాజకీయ వేదికగా వాడుకుంటున్నాడన్నారు. కేవలం శిలాఫలకాలను మాత్రమే నిర్మిస్తున్నారన్నారు. ఈ మూడున్నరేళ్లలో అభివృద్ధి కార్యక్రమాలు ఏమైనా ఉంటే చూపించండని నిలదీశారు. ఇకనైనా బూటకపు డ్రామాలు ఆపి అభివృద్ధిపై దృష్టి సాగించాలన్నారు. అలాగే గత తెలుగుదేశం ప్రభుత్వం వారు రూ.9.8 కోట్లతో మసీదు నిర్మానానికి నిధులు తెచ్చి మసీదు కోసం నిర్మాణం చేపట్టారని గుర్తుచేశారు. అల్లాబక్షు, అస్లాం, కరిముల్లా, బాబు, సత్తార్, రబ్బాని, మొఘల్ అస్లాం, హాఫీజ్, బషీర్, షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలను ప్రభుత్వం కృషి



**నెల్లూరురూరల్, అక్టోబరు10 ప్రభాతవార్త** పేదరిక నిర్మూలనకు రాష్ట్రప్రభుత్వం కృషి చేస్తోందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు రూరల్ పరిధిలో రెండవవిడత గడప గడపకూ - మనప్రభుత్వం కార్యక్రమాన్ని సోమవారం 25వ డివిజన్ బుజబుజ నెల్లూరు సమతానగర్‌లో నిర్వహించారు. ప్రజలు వివిధ సమస్యలను ఎమ్మెల్యే కోటంరెడ్డి దృష్టికి తీసుకువ చ్చారు. పరిష్కా రానికి హామి ఇచ్చారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అన్న అంశంపై సమీక్షించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ, నిరుపేద ప్రజా సమస్యల పరిష్కారమే తన లక్ష్యమన్నారు. బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ,బిసి, మైనారిటి ప్రజ ల జీవితాల్లో వెలుగులు నింపేలా రాష్ట్రంలో కొన సాగుతోన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. మహిళల అండ ముఖ్యమంత్రికి పుష్కలంగా ఉందన్నారు. స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయమన్నారు. రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవం తంగా తీర్చిదిద్దుతామని హామి ఇచ్చారు. స్థానిక డివిజన్ ఇన్‌చార్జ్ బద్దెపూడి నరసింహగిరి, నాయకులు నరేష్, శేషు, రాము, హరినాయుడు తదితర అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవంబరు 7న కార్తీక దీపోత్సవం

**నెల్లూరురూరల్, అక్టోబరు10 ప్రభాతవార్త** నగరంలోని స్వర్ణాల చెరువులో నవంబరు నెల 7వతేదీన కార్తీక దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం నగరంలోని వైకాపా రూరల్ కార్యాలయంలో రూరల్ పరిధిలోని వివిధ ఆలయాల అధికారులు. అర్చకస్వాములు, పాలక మండలి సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉత్సవ నిర్వ హణ బాధ్యతను కమిటి నిర్వహిస్తుందన్నారు. ప్రతిఒక్కరూ నిర్వాహకులకు సహకరించాలని సూచించారు.

కార్తీక మాస విశిష్టతను ప్రతిబింబింప చేశేలా దీపోత్సవం జరగాలన్నారు. దీపోత్సవ వివరాలను త్వరలో వెల్లడిస్తామని వివరించారు

## పోస్టర్లు విడుదల చేసిన ఎమ్మెల్యే ప్రసన్న

**బుచ్చి అక్టోబర్ 10 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలం నాగమాంబాపురం సచివాలయం సెక్రటరీ ,వాలింటర్లు రూపొందించిన ప్రణాళిక పోస్టర్‌ను కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆవిష్కరించారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చి త్రం ఆయన చేసిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను రూపొందిస్తు చేసిన పోస్టర్‌ను పరిశీలించిన ఆయన నాగమాంబాపురం సెక్రటరీ హామిదని వాలింటర్లను ,సచివాలయ సిబ్బందిని అభినందించారు.ఈకార్యక్రమంలో ఎన్‌డిఎన్ చైర్మన్ వీరిచలపతిరావు,పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి,జిల్లా పశుసంవర్ధకశాఖ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, జొన్నవాడ దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, కౌన్సిలర్ పుట్టా లక్ష్మీకాం



తమ్మ, ఎంపిపి మన్నెపల్లి శ్రీని వాసులు ,ఎంపిడిఒ నరసింహరావు,ఎపిఎం లలితారెడ్డి,ఇప్పగుంట విజయ్‌బాస్కర్‌రెడ్డి,మేనకూరు సీతారా మిరెడ్డి,మోర్ల మురళీ, కత్తిమహేష్ ,కోడూరు మదుసూదన్‌రెడ్డి, వడ్డిపాళెం నరసింహులు(బాబు), చల్లాయ పాలెం సర్పంచ్ రజినికాంత్,తమ్మిరెడ్డి మల్లికార్జున, సిఐ కోటేశ్వరరావు,ఎస్ఐ వీరప్రతాప్, పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం




**సంగం అక్టోబర్ 10 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సంగంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ క్రిస్టినా సైకియాట్రిస్టు, డాక్టర్ ప్రతిమ, అవ గాహన కల్పించారు. ప్రస్తుతం విద్యార్థులు ఈదశలో మానసికంగా ఎంతో దృఢత్వంగా ఉండాలని సూచిం చారు.మానసిక దృడత్వం ఉన్న వారు అన్నిరంగాలలోరాణిస్తారని వారు తెలిపారు.మనస్సు ప్రశాంతంగా ఉం టే పరిపూర్ణమైన ఆరోగ్యంగాఉంటారని అన్నారు.ఎంఒ పిహెచ్‌సి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.